## ఉద్యోగులకు ఆటంకం కలుగకుండా చూడాలి

రామగిరి, ఫిబ్రవరి 15 : దేశ వ్యాప్త సమ్మె నేపథ్యంలో విధులకు హాజరయ్యే ఉద్యోగులకు ఆటంకం కలుగకుండా చూడాలని అధికారులు సూచించారు. ఈ నెల 16న దేశవ్యాప్త టోకెన్ సమ్మె నేపథ్యంలో జీఎం కార్యాలయంలో వివిధ గనులు విభాగాల అధిపతులు, అధికారులతో అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కే వెంకటేశ్వర్లు, రామగుండం-3 ఏరియా ఇన్‌చార్జి జనరల్ మేనేజర్ ఎన్ రాధాకృష్ణ గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఏరియా సెక్యూరిటీ విభాగం పోలీస్ సిబ్బంది సహకారంతో విధులకు హాజరయ్యే ఉద్యోగులకు ఎలాంటి ఆటంకం కలుగకుండా చూడాలని ఏర్పాట్లు చేయాలని సూచించారు. సంబంధిత గని విభాగాలకు సంబంధించిన సూపర్‌వైజర్లు, వివిధ కార్మిక సంఘ నాయకులతో మాట్లాడి సమ్మె వలన కలిగే నష్టాలను వివరించాలన్నారు. కార్యక్రమంలో ఏరియా ఇంజినీర్ పీ ఎలీషా, ఎస్‌వోటు జీఎం జీ రఘుపతి, ఫైనాన్స్ ఏజీఎం పీ శ్రీనివాసులు, డీజీఎం ఐఈడీ కే చంద్రశేఖర్, సివిల్ డీజీఎం పద్మరాజు, పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి, ఏరియా సెక్యూరిటీ అధికారి ఈ లక్ష్మీ నారాయణ, ప్రాజెక్ట్ ఇంజినీర్లు ఆర్ శ్రీనివాస్, ఎం నాగరాజు, వివిధ గనుల అధికారులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లుకు నివాళి

నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే విజయరమణారావు, ఆర్టీసీ ఎండీ సజ్జనార్

సుల్తానాబాద్, ఫిబ్రవరి 15 : పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లుకు ఘనంగా నివాళులర్పించారు. రాజమల్లు ఇటీవల అనారోగ్యంతో తుదిశ్వాస విడిచారు. గురువారం సంతాపసభ ఏర్పాటు చేయగా పెద్దఎత్తున ఆయన అభిమానులు, నాయకులు, అధికారులు తరలివచ్చారు. రాజమల్లు చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు, ఆర్టీసీ ఎండీ సజ్జనార్, మాజీ మంత్రి జోగు రామన్న, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, టీఎస్‌టీఎస్ మాజీ చైర్మన్ చిరుమల్ల రాకేశ్ తదితరులు హాజరయ్యారు. పెద్దపల్లి ఎమ్మెల్యేగా ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. రాజమల్లు భార్య సుశీల, కూతుళ్లు, కుమారులను ఓదార్చారు.

## రైతులకు నష్టం కలుగకుండా చూడాలి

ఎమ్మెల్యే విజయరమణారావు

పెద్దపల్లి, ఫిబ్రవరి 15: పత్తి రైతులకు నష్టం రాకుండా చూడాలని ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అధికారులు, అడ్తిదారులకు సూచించారు. పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్‌లో పత్తి విక్రయాలను ఎమ్మెల్యే గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పత్తిలో తేమ 15 శాతం వచ్చినా కటింగ్ లేకుండా మద్దతు ధర చెల్లించాలని వ్యాపారులకు సూచించారు. రైతులు నిబంధల ప్రకారం పత్తిలో తేమ ఉండేలా చూసుకోవాలన్నారు. ఏమైనా సమస్యలుంటే తనకు ఫోన్ చేయవచ్చని రైతులకు సూచించారు. పత్తి రైతులు రోడ్డెక్కకుండా చూసుకోవాల్సిన బాధ్యత మార్కెట్ అధికారులదేని స్పష్టం చేశారు. తేమ పేరుతో కటింగ్ చేస్తే ఊరుకునే ప్రసక్తి లేదని హెచ్చరించారు. అధికారులు, వ్యాపారులు, అడ్తిదారులు సమన్వయంతో పని చేసి రైతులకు మంచి ధర లభించేలా అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ అధికారి పీ ప్రవీణ్, మార్కెట్ కమిటీ ఉన్నత శ్రేణి కార్యదర్శి దేవరాజు పృథ్వీరాజు, వ్యాపారులు, అడ్తిదారులు, నాయకులు జడల సురేందర్, సందనవేని రాజేందర్, సూత్రపు పరమేశ్వర్, ముడుసు సాంబిరెడ్డి, కొలిపాక సంపత్, శ్రీనివాస్, చిరంజీవి, సుభాష్, ప్రదీప్, మందల సత్యనారాయణరెడ్డి, పాగాల శ్రీకాంత్, బొడ్డుపెల్లి శ్రీనివాస్, సంపత్, బండారి సునీల్, జీ సంతోష్, ఎన్ కుమార్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-319437-All
BUILDING FOR SALE
★గోదావరిఖని జీఎం ఆఫీస్ కాలనీ లోని మేయిన్ రోడ్‌కు ఉన్న ఇండిపెండెంట్ డబుల్ బెడ్ రూమ్ గల బిల్డింగ్ అమ్మబడును. మధ్య వర్తులు లేరు. ఇంటి ఓనర్ సెల్ నెంబర్: 7382437207
NTK-317412
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

# సాగు నీరందేలా చర్యలు తీసుకోవాలి

- కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్
- ఎస్సారెస్పీ కాల్వల పరిశీలన

జూలపల్లి : కుమ్మరికుంటలో ఎస్సారెస్పీ కాల్వలో సాగునీరు పరిశీలిస్తున్న కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్

జూలపల్లి, ఫిబ్రవరి 15: ఎస్సారెస్పీ కాల్వల కింద ఆయకట్టు పంటలకు సాగునీరు అందించడానికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ అధికారులను ఆదేశించారు. కుమ్మరికుంటలోని ఎస్సారెస్పీ డీ-83 ప్రధాన కాల్వను గురువారం పరిశీలించారు. సాగునీటి విడుదల వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రైతులకు ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తూ పంటలకు నీరు అందించాలని సూచించారు. నీరు వృథా కాకుండా శ్రద్ధ తీసుకోవాలని పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా పంటలకు పూర్తిస్థాయిలో నీరు వినియోగించుకునేలా కృషి చేయాలని తెలిపారు. గతేడాది మంచి ఫలితాలు వచ్చాయని, సాగునీటి సరఫరాలో అవే పద్ధతులు పాటించాలని వివరించారు. ఇక్కడ జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి, నీటి పారుదల శాఖ ఎస్ఈ సత్యరాజ్‌చంద్ర, ఈఈలు ప్రసాద్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

**ఆయకట్టు చివరి దాకా నీరందించాలి**

ధర్మారం,ఫిబ్రవరి15: జిల్లాలో ఎస్సారెస్పీ కింద సాగు చేసిన ఆయకట్టుకు యాసంగిలో సాగునీరు అందించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ నీటి పారుదల శాఖ అధికారులను ఆదేశించారు. ఎస్సారెస్పీ కాలువలను కలెక్టర్ గురువారం సందర్శించారు. సాగునీటి విడుదల వివరాలను ఆరా తీశారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి, నీటి పారుదల శాఖ ఎస్ఈ సత్యరాజ్ చంద్ర,ఈఈ ప్రసాద్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు

- ఆర్టీసీ పెద్దపల్లి పాయింట్ ఇన్‌చార్జి, జగిత్యాల డీఎం సునీత

పెద్దపల్లి : మాట్లాడుతున్న జగిత్యాల డీఎం సునీత

పెద్దపల్లి, ఫిబ్రవరి15: పెద్దపల్లి నుంచి మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరకు ఆర్టీసీ బస్సులో వెళ్లే భక్తులకు ఇబ్బందులు లేకుండా అన్నీ చర్యలు తీసుకుంటున్నామని పెద్దపల్లి పాయింట్ ఇన్‌చార్జి, జగిత్యాల డీఎం సునీత, కోరుట్ల డీఎం ఐ విజయమాధురి తెలిపారు. పెద్దపల్లి బస్‌స్టాండ్ ఆవరణలో గురువారం వారు మాట్లాడారు. ఈ నెల 18 నుంచి 25 వరకు పెద్దపల్లి నుంచి మేడారం సమ్మక్క -సారలమ్మ జాతరకు జగిత్యాల, కోరుట్ల, సిరిసిల్ల, రాణిగంజ్, సంగారెడ్డి డిపోలకు చెందిన 193 ప్రత్యేక ఆర్టీసీ బస్సులు నడుపుతునున్నట్లు వెల్లడించారు. మహాలక్ష్మి పథకం వల్ల ప్రయాణికులు రద్దీని దృష్టిలో పెట్టుకొని పెద్దపల్లి ప్రభుత్వ ఐటీఐ ప్రాంగణంలో బస్సులు నిలిపి అక్కడే ప్రయాణికులను ఎక్కించుకొని, మేడారం గద్దల వద్ద దింపే ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు. ఐటీఐ మైదానంలో క్యూ లైన్ కోసం బారికేడ్లు ఏర్పాటు చేశామని తెలిపారు. ఇక్కడి నుంచి మేడారానికి ఫుల్ టికెట్ రూ. 380, ఆఫ్ టికెట్ రూ. 210 ఉంటుందని వెల్లడించారు. ప్రైవేట్ వాహనాల కంటే ఆర్టీసీ బస్సులో సురక్షితంగా గమ్యస్థానాలకు చేరవచ్చన్నారు. ప్రయాణికులు, భక్తులు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించాలని కోరారు. కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు, సిబ్బంది శ్రీనివాస్, రాములు, రాజేశ్వర్ రావు, ఎస్‌కే హైమద్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

**గోదావరిఖని నుంచి 135 బస్సులు**

ఫర్టిలైజర్‌సిటీ, ఫిబ్రవరి 15: మేడారం సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా ఈ నెల 18 నుంచి 25 వరకు గోదావరిఖని ఆర్టీసీ డిపో నుంచి 135 బస్సులు ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ ఎం నాగభూషణం తెలిపారు. ఇందులో గోదావరిఖని డిపో నుంచి 38 బస్సులు, 15 అద్దె బస్సులు, బాన్సువాడ డిపో నుంచి 55బస్సులు, కంటోన్మెంట్ డిపో నుంచి 15 బస్సులు గోదావరిఖని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక క్యాంపు నుంచి కొనసాగనున్నట్లు తెలిపారు. అంతర్గాం మండలం గోలివాడ జాతరకు 12 బస్సులను కేటాయించినట్లు వివరించారు. పెద్దపల్లి ఆర్టీసీ బస్టాండ్ నుంచి సిరిసిల్ల, జగిత్యాల, కోరుట్ల డిపోలకు చెందిన మొత్తం 203 బస్సులు మేడారం జాతరకు కేటాయించినట్లు వెల్లడించారు. మహిళలకు ఉచిత ప్రయాణ వసతి కొనసాగుతున్నదన్నారు. బస్సు చార్జీలు గోదావరిఖని, యైటింక్లయిన్ కాలనీ నుంచి పెద్దలకు రూ. 370, పిల్లలకు రూ. 200, పెద్దపల్లి నుంచి పెద్దలకు రూ. 380, పిల్లలకు రూ. 210 చొప్పున టికెట్ చార్జీలు ఉంటాయని పేర్కొన్నారు.

# ఏటీఎం చోరీ ఘటనలో ఒకరి అరెస్ట్

మరో ముగ్గురు పరారీలో

జ్యోతినగర్, ఫిబ్రవరి 15: రామగుండంలోని గౌతమినగర్ హనుమాన్ ఆలయం వద్ద గల ఎస్‌బీఐ ఏటీఎంను ధ్వంసం చేసి రూ. 27,59,900 ఎత్తుకెళ్లిన ఘటనలో పోలీసులు ఒకరిని అరెస్టు చేశారు. రామగుండం సర్కిల్ సీఐ టీ ప్రవీణ్‌కుమార్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ఏటీఎం చోరీ ఘటన సంచలనం సృష్టించగా, ఉన్నతాధికారుల ఆదేశాలతో రెండు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. చోరీ ఘటనలో హర్యానాకు చెందిన హకీమొద్దీన్ అలియాస్ హక్కును గురువారం అరెస్ట్ చేసినట్లు పేర్కొన్నారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో నిందితుల కదలికలను గుర్తించినట్లు తెలిపారు. ఈ నెల 1న హర్యానా రాష్ట్రానికి వెళ్లినట్లు తెలిపారు. నిందితులను పట్టుకునే క్రమంలో పారిపోయినా వెంబండించగా హకీమొద్దీన్ పట్టుబడినట్లు సీఐ పేర్కొన్నారు. మిగిలిన నిందితులు షోకేం ఖాన్, అమీర్‌ఖాన్, వసీంఖాన్ పరారైనట్లు తెలిపారు. పట్టుబడిన నిందితుడు హకీమొద్దీన్‌ను అదుపులోకి తీసుకొని కోర్టులో రిమాండ్ చేశామని వివరించారు. నిందితుడిని పట్టుకున్న పోలీస్ అధికారులకు పెద్దపల్లి డీసీపీ చేతన రివార్డులు అందజేసి అభినందించినట్లు తెలిపారు.

# ఉత్సవ విగ్రహాలతో శోభాయాత్ర

శోభాయాత్రలో చిన్నారుల కోలాటం

ధర్మారం,ఫిబ్రవరి15: దొంగతుర్తిలో సముద్రాల వంశీయులు సుమారు రూ.80 లక్షల విరాళాలతో నిర్మించిన శ్రీలక్ష్మీ గోదా సమేత శ్రీ లక్ష్మీవేంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రతిష్ఠించనున్న దేవతా మూర్తుల మూల విరాట్ విగ్రహాలతో గురువారం శోభాయాత్ర నిర్వహించారు. బాలికలు, మహిళల కోలాట ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అనంతరం విగ్రహాలను నూతన ఆలయానికి తీసుకెళ్లిన అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సముద్రాల అశోక్ రావు, సభ్యులు, ఎంపీటీసీ దాడి సదయ్య, నాయకులు చొప్పరి చంద్రయ్య, కొడారి హన్మయ్య, పాలకుర్తి సత్తయ్య, ముత్యాల చంద్రశేఖర్, గ్రామ నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

**ఘనంగా వీరబ్రహ్మేంద్రస్వామి రథోత్సవం**

కటికెనపల్లిలో శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో జగద్గురు బ్రహ్మోత్సవాలు ముగిశాయి. కృష్ణ గాయత్రి విద్య-ఆధ్యాత్మిక సేవా ట్రస్ట్ ద్వారా ఆలయ వంశపారంపర్య సంస్థానాధిపతి కృష్ణ హంస ఆధ్వర్యంలో ఉత్సవాలు నిర్వహించారు. గురువారం ఆలయంలో సామూహిక కుంకుమార్చన చేశారు. వీర బ్రహ్మేంద్ర స్వామి, గోవిందమ్మ ఉత్సవ విగ్రహాలతో ప్రత్యేక వాహనంలో శోభాయాత్ర నిర్వహించారు. ట్రస్ట్ బాధ్యులు భక్తులకు అన్నదానం చేశారు.

## జాతరకు ఏర్పాట్లు పూర్తి

గోదావరిఖని, ఫిబ్రవరి 15: గోదావరిఖని శివారు గోదావరి వద్ద సమ్మక్క-సారలమ్మ జాతరకు సింగరేణి, ఎన్టీపీసీ సంస్థల ప్రోత్సాహంతో అన్ని ఏర్పాట్లు చేశామని జాతర కమిటీ ప్రధాన కార్యదర్శి బంగారు రాజయ్య తెలిపారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో గురువారం ఆయన మాట్లాడారు. రామగుండం నగర పాలక సంస్థ అన్ని పరిశ్రమలను సమన్వయం చేస్తూ ఈ యేడాది సమ్మక్క జాతరలో ఘనంగా శాశ్వత ఏర్పాట్లు చేయాలని ఆదేశించిందన్నారు. సింగరేణి సంస్థ 90 శాతం పనులు ఇప్పటికే పూర్తి చేసిందన్నారు. కానీ ఆర్‌ఎఫ్‌సీఎల్ సంస్థ రెండు షెడ్లు నిర్మించాలని కోరగా ఇప్పటికీ చేపట్టలేదన్నారు. ఎన్టీపీసీ, ఆర్‌ఎఫ్‌సీఎల్ సంస్థలు సీఎస్సార్ ద్వారా రూ. 50 లక్షలు వెచ్చించి పనులు పూర్తి చేయాలన్నారు. ఈనెల 21న సాయంత్రం బీ గెస్ట్‌హౌస్ నుంచి సారలమ్మ గద్దెకు వస్తుందని, 22న ఉదయం 10 గంటలకు జనగామ కంకవనం నుంచి పడిగిద్దల రాజు, సాయంత్రం సమ్మక్క తల్లిని గద్దెకు భారీ బందోబస్తు మధ్య తీసుకు రానున్నట్లు వివరించారు. కమిటీ సభ్యులు కోమళ్ల మోహన్ రెడ్డి, జక్కవేని కనకయ్య, పూజా కమిటీ సభ్యులు మక్కా రాజయ్య,రాజలింగం, ఈశ్వర్, ఆశాలు, జనగామ చంద్రయ్య, శేఖర్ ఉన్నారు.

## సేవాలాల్ జయంతి

పాలకుర్తి, ఫిబ్రవరి15: సంత్‌సేవాలాల్ 285 జయంతి సందర్భంగా భామ్లునాయక్ తండాలో గురువారం భోగ్‌బండార్ కార్యక్రమం నిర్వహించారు. సేవాలాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి పూజలు చేశారు. ఆనంతరం ఇటీవల ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన కానిస్టేబుల్ సాగర్, శ్యాంలాల్, భరత్, రాజేశ్, స్టాఫ్‌నర్స్ అక్షరను సన్మానించారు. వీరిని ఆదర్శంగా తీసుకుని తండా యువకులు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బదావత్‌రాజునాయక్, ఖేల్‌దాన్, మంజునాయక్,కొల్లియా, సారయ్య, సమ్మయ్య, రాజు, శ్యామ్యూల్, గట్టయ్య పాల్గొన్నారు.

# అంధులకు చిన్నారుల చేయూత

జూలపల్లి, ఫిబ్రవరి 15 : అంధులను ఆదుకోడానికి చిన్నారులు పెద్ద మనసు చాటుకున్నారు. వారి సంక్షేమం కోసం మండల కేంద్రంలోని 'జూపిటర్' ఉన్నత పాఠశాల విద్యార్థులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి విరాళాలు సేకరించారు. ఈ క్రమంలో 'సోచో' స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులకు గురువారం రూ. 40,095 అందజేసి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను కరస్పాండెంట్ అందె కుమార స్వామి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు.

## ఆర్డీవో బాధ్యతల స్వీకరణ

ఆర్డీవోకు పుష్పగుచ్ఛం ఇస్తున్న ఎంవీఐలు

పెద్దపల్లి, ఫిబ్రవరి15: పెద్దపల్లి ఆర్డీవోగా పీ రంగారావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు ఎంవీఐలు, కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్ఛం అందించి ఆయనకు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎంవీఐలు అలె శ్రీనివాస్, మసుద్ అలీ, ఏఎంవీఐ ఫారూక్ పాల్గొన్నారు.

# జాతీయ రహదారి భూసేకరణపై సమావేశం

ముత్తారం, ఫిబ్రవరి 15: జాతీయ రహదారి నెంబర్ 163జీ నిర్మాణానికి భూసేకరణకు కేశనపల్లిలో మంథని ఆర్డీవో వీ హనుమా నాయక్ గురువారం గ్రామసభ నిర్వహించారు. కేశనపల్లి పంచాయతీ కార్యాలయంలో భూసేకరణకు సంబంధించి అవార్డు విచారణ నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ పీ సుమన్ , జీపీ ప్రత్యేకాధికారి ఉదయ్ కుమార్ , ఆర్ ఐ భవానీ ప్రసాద్ , శ్రీధర్ , భూనిర్వాసితులు, ప్రజలు పాల్గొన్నారు.

**సమావేశం నుంచి వెళ్లిపోయిన రైతులు**

ఆర్డీవో హనుమా నాయక్ అవార్డు విచారణ నిర్వహిస్తుండగా ప్రభుత్వం చేపట్టిన భూముల సర్వేలో తప్పులు దొర్లాయని, వాటిపై ఆర్డీవోకు గతంలో విన్నవించామని గ్రామస్తులు తెలిపారు. వాటిని పరిష్కరించకుండా ఇప్పుడు సమావేశం నిర్వహిస్తున్నారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సమస్యలను పరిష్కరించేంత వరకు తమ భూములు ఇచ్చేది లేదని, సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఆర్డీవో మాట్లాడుతూ రైతులు ఒప్పుకున్న, ఒప్పుకోకపోయినా భూములు తీసుకుంటామడనంతో రైతులను బెదిరింపులకు గురి చేస్తున్నారని నిరసిస్తూ సమావేశం నుంచి వెళ్లిపోయారు.

# స్కిల్ డెవలప్‌మెంట్ కోచింగ్‌ను వినియోగించుకోవాలి

గోదావరిఖని, ఫిబ్రవరి 15: సింగరేణి యాజమాన్యం త్వరలో మంచిర్యాల జిల్లా మందమర్రి ఏరియాలో స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సులపై శిక్షణ తరగతులు ఏర్పాటు చేయనుందని ఆర్జీ-1 జీఎం చింతల శ్రీనివాస్ తెలిపారు. మంచిర్యాల, ఆసిఫాబాద్, పెద్దపల్లి, భూపాలపల్లి జిల్లాలోని సింగరేణి ప్రాంతాల యువతీయువకులు ఈ శిక్షణకు అర్హులని తెలిపారు. సింగరేణి పరిసర ప్రాంత నిరుద్యోగ యువతీయువకులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం రీజినల్ డైరెక్టర్ ఆఫ్ స్కిల్ డెవలప్‌మెంట్ అండ్ ఎంటర్ ప్రెన్యూనర్‌షిప్ సహకారంతో మొత్తం 8 వృత్తి కోర్సుల్లో శిక్షణ ఇవ్వనున్నట్లు వివరించారు. ఒక్కో బ్యాచ్‌లో 20 మందికి శిక్షణ ఇప్పిస్తామని వెల్లడించారు. బెల్లంపల్లి, రామగుండం సింగరేణి రీజియన్ పరిధిలోని బెల్లంపల్లి, మందమర్రి, శ్రీరాంపూర్, రామగుండం-1,2,3, ఏపీఏ, భూపాలపల్లి ఏరియాకు చెందిన యువతీ యువకులు దరఖాస్తులు చేసుకోవాలన్నారు.

**రామగుండం సీపీని కలిసిన జీఎం**

సింగరేణి ఆర్జీ-1 జీఎం చింతల శ్రీనివాస్ నూతనంగా రామగుండం పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసులును మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఆయన వెంట ఎన్విరాన్‌మెంట్ అధికారి ఆంజనేయ ప్రసాద్, ఎస్ఓ వీరారెడ్డి తదితరులున్నారు.

## ఎల్‌వోసీ అందజేత

కాల్వశ్రీరాంపూర్, ఫిబ్రవరి15: రాయపేట గ్రామానికి చెందిన ఉమ్మారెడ్డి హర్షితకు పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు క్యాంపు కార్యాలయంలో రూ. 75వేల ఎల్‌వోసీ అందజేశారు. హర్షిత అనారోగ్యంతో దవాఖానలో చికిత్స పొందుతున్నది . ఆర్థిక సాయం కోసం ఎమ్మెల్యేను సంప్రదించగా ఆయన స్పందించి హర్షిత కుటుంబ సభ్యులకు ఎల్‌వోసీ అందజేశారు. ఈ సందర్భంగా హర్షిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తలిపారు.

**సబ్బితంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు...**

పెద్దపల్లి రూరల్, ఫిబ్రవరి 15 : సబ్బితంలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణారావు గురువారం ప్రత్యేక పూజలు చేశారు. ఆయన వెంట పలువురు నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## దాడి కేసులో రెండేళ్ల జైలు

ఫర్టిలైజర్‌సిటీ, ఫిబ్రవరి 15: సవతి తల్లిపై దాడి చేసిన కేసులో రాజీవ్‌నగర్‌కు చెందిన పాలిత సురేశ్‌పై నేరం రుజువు కావడంతో రెండేళ్ల జైలు శిక్ష విధిస్తూ గోదావఖని ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ జూనియర్ జడ్జి, రెండో ఆదనపు మున్సిప్ మేజిస్ట్రేట్ వెంకటేశ్ దుర్వ గురువారం తీర్పు ఇచ్చారు. ప్రాసిక్యూషన్ తెలిపిన వివరాల ప్రకారం పాలిత సురేశ్ తన భార్యతో కుటుంబ కలహాలతో ఉండగా భార్య వేరుగా ఉంటుంది. దీంతో సవతితల్లి వలన భార్య ఇంటి నుంచి వెళ్లిపోయిందని 2023 నవంబర్ 18న సవతి తల్లిపై దాడి చేశారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు అప్పటి టూటౌన్ సీఐ చంద్రశేఖర్ కేసున మోదు చేశారు. ప్రస్తుత సీఐ ప్రసాద్‌రావు ఆధ్వర్యంలో కోర్టు హెడ్‌కానిస్టేబుల్ ఎలిగేటి మల్లేశ్ సాక్షులను కోర్టులో ప్రవేశ పెట్టి నేరం రుజువు చేశారు. జూనియర్ సివిల్ జడ్జి ఏపీపీ కంది రవీందర్ ప్రాసిక్యూషన్ తరుపున తన వాదనలు వినిపించగా న్యాయ మూర్తి తీర్పు వెల్లడించారు.

## ఏసీపీ బాధ్యతల స్వీకరణ

ఏసీపీ కృష్ణ

పెద్దపల్లి టౌన్, ఫిబ్రవరి 15: పెద్దపల్లి ఏసీపీగా గజ్జి కృష్ణ గురు వారం బాధ్యతలు స్వీకరిం చారు. బుధవారం జరిగిన బదిలీలో సీసీ ఆర్‌బీ వరంగల్‌లో పనిచేస్తున్న గజ్జి కృష్ణ పెద్దపల్లి ఏసీపీగా నియమిం చారు.

**రామగుండం ఎక్సైజ్ సీఐగా..**

ఫర్టిలైజర్‌సిటీ, ఫిబ్రవరి 15: రామగుండం ఎక్సైజ్ సీఐగా సీహెచ్ మంగమ్మ గురువారం బాధ్యతలు స్వీకరించారు. కాగజ్ నగర్ ఎక్సైజ్ ఠాణా నుంచి ఆమె ఇక్కడికి బదిలీ అయ్యారు. రామగుండం ఎక్సైజ్ సీఐ సుంకరి రమేశ్ ఉమ్మడి ఖమ్మం జిల్లాకు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఇన్‌స్పెక్టర్‌గా బదిలీపై వెళ్లారు.

## 14మంది ఎస్ఐల బదిలీలు

ఫర్టిలైజర్‌సిటీ, ఫిబ్రవరి 15: మల్టీజోన్ -1 పరిధిలో వివిధ ఠాణాల్లో పనిచేస్తున్న 14మంది ఎస్ఐలు బదిలీ అయ్యారు. ఈ మేరకు గురువారం ఈస్ట్ జోన్ ఐజీ రవిగుప్తా ఉత్తర్వులు జారీ చేశారు. రామగుండం ట్రాఫిక్ ఠాణా ఎస్ఐ-1 ఉదయ్‌కిరణ్‌ను ఎన్టీపీసీ పోలీస్‌స్టేషన్ ఎస్ఐగా, ఎన్టీపీసీ ఎస్ఐ జీవన్ వీఆర్ రామగుండంకు బదిలీ అయ్యారు. రామగుండం ఎస్ఐ బీ వెంకటస్వామి అంతర్గాం పోలీస్‌స్టేషన్‌కు, గోదావరిఖని వన్‌టౌన్ ఎస్ఐ 1 ఆర్ స్వామి బసంత్‌నగర్‌కు, బసంత్‌నగర్ ఎస్ఐ ఎస్ వెంకటేశ్, వీఆర్ రామగుండంకు, మందమర్రి ఎస్ఐ పీ చంద్రశేఖర్ లక్షెట్టిపేటకు, లక్షెట్టిపేట ఎస్ఐ ఎస్ లక్ష్మణ్, వీఆర్ రామగుండంకు, మందమర్రి ఎస్ఐ ఈ శివనీతి రాజశేఖర్ మందమర్రి ఎస్‌హెచ్‌వోగా, వీఆర్ రామగుండంలో ఉన్న ఎస్ఐ గుండేటి రాజవర్ధన్ మంచిర్యాల టౌన్ ఎస్ఐ 4గా, అన్నారి వెంకటకృష్ణను మంథని ఎస్ఐగా, మంథని ఎస్ఐ సీహెచ్ కిరణ్‌కుమార్‌ను వీఆర్ రామగుండంకు, గోదావరిఖని టూటౌన్ ఎస్ఐ-2 మామిడాల చంద్రశేఖర్ కమాన్‌పూర్‌కు, డీఎస్‌బీ కేబీఎం ఆసిఫాబాద్ జిల్లా ఎస్ఐ కాట్రెపు సందీప్‌కుమార్‌ను రామగిరి ఠాణాకు, జయశంకర్ భూపాల్‌పల్లి జిల్లా మహదేవపూర్ ఠాణాలో అటాచ్డ్‌గా ఉన్న పీవీఎస్ భవానీసేన్‌ను కాళేశ్వరం ఠాణాకు బదిలీ చేస్తూ ఐజీ ఉత్తర్వులు జారీ చేశారు.

## ఎంపీడీవోకు వీడ్కోలు

ఎంపీడీవోను సన్మానిస్తున్న జడ్పీటీసీ బొద్దుల లక్ష్మణ్, ఎంపీపీ

జూలపల్లి, ఫిబ్రవరి 15 : బదిలీపై వెళ్లిన ఎంపీడీవో వేణుగోపాల్‌రావుకు ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది గురువారం వీడ్కోలు పలికారు. జడ్పీటీసీ బొద్దుల లక్ష్మణ్, ఎంపీపీ కూసుకుంట్ల రమాదేవి ఎంపీడీవోను సన్మానించారు. దాదాపు ఐదేళ్లపాటు వేణుగోపాల్‌రావు ఉత్తమ సేవలు అందించి మండలాభివృద్ధిలో కీలక పాత్ర పోషించి గుర్తింపు తెచ్చుకున్నారని కొనియాడారు. ఇక్కడ వైస్ ఎంపీపీ మొగురం రమేశ్, ఎంపీటీసీలు తమ్మడవేని మల్లేశం, దండె వెంకటేశం, కత్తెర్ల శ్రీనివాస్, సర్పంచుల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు దారబోయిన నరసింహం,తహసీల్దార్ బషీరొద్దీన్, డీటీ అబుబాకర్, ఎంపీ డీవో పద్మజ, ఎంపీవో కిరణ్, ఏపీవో సదానందం, ఏపీఎం సుధాకర్, కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## నేడు అవిశ్వాసంపై ప్రత్యేక సమావేశం

మంథని, ఫిబ్రవరి 2: మంథని మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌లపై అవిశాసంపై ప్రత్యేక సమావేశాన్ని శుక్రవారం అధికారులు నిర్వహించనున్నారు. మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ, వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్‌పై మెజార్టీ సభ్యులు ఇచ్చిన విశ్వాసం నోటీసుపై ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సమావేశానికి ప్రిసైడింగ్ అధికారిగా మంథని ఆర్డీవో హనుమానాయక్‌ను సైతం నియమించారు. బీఆర్‌ఎస్ పార్టీకి చెందిన ఏడుగురు కౌన్సిలర్లు కాంగ్రెస్‌లో చేరారు. పార్టీ మారిన కౌన్సిలర్లు అవిశ్వాసం పెట్టాలని జిల్లా కలెక్టర్‌కు దరఖాస్తు అందించారు. అనంతరం క్యాంపునకు తరలి వెళ్లిన వారు నేరుగా మున్సిపల్ కార్యాలయానికి రానున్నట్లు సమాచారం.

## సోచ్ ఫౌండేషన్‌కు విద్యార్థుల విరాళం

పెద్దపల్లి కమాన్, ఫిబ్రవరి 15 : ఇంట్రాడ్ సోచ్ ఫౌండేషన్ (హైదరాబాద్) ఇటీవల గాయత్రి విద్యానికేతన్‌లో సంగీత విభావరి ఏర్పాటు చేసింది. అంధుల పాటలకు ఆకర్షితులై, సోచ్ ఫౌండేషన్‌కు తమ వంతు విద్యార్థులు రూ. 51,550 అందించారు. సోచ్ ఫౌండేషన్ ప్రతినిధులకు విరాళాన్ని కరస్పాండెంట్ అల్లెంకి రజనీ శ్రీనివాస్ గురువారం కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయ్, రజియొద్దీన్, నవీన్, స్రవంతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వైభవంగా పెద్దమ్మతల్లి బోనాలు

కమాన్‌పూర్, ఫిబ్రవరి 15: జూలపల్లిలో ముదిరాజ్ కులస్తులు పెద్దమ్మతల్లి బోనాల వేడుకను గురువారం వైభవంగా నిర్వహించారు. ఇంటికో బోనంతో గ్రామంలోని ప్రధాన రహదారి గుండా పెద్దమ్మ ఆలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ వేడుకల్లో ముదిరాజ్ కులస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు రథసప్తమి వేడుకలు

జ్యోతినగర్, ఫిబ్రవరి 15: రామగుండంలోని రాముని గుండాల కొండపై స్వయంభువుగా వెలసిన శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం రథసప్తమి వేడుకలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యుడు తిరుపతి, అర్చకుడు వెంకటేశ్వర్ల చారి తెలిపారు. తెల్లవారుజామున 5.30 గంటలకు స్వామి వారి ఉత్సవ విగ్రహాలకు సుప్రభాత సేవత తో కార్యక్రమాలు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు.

## ఎరువుల షాపుల్లో తనిఖీలు

జూలపల్లి, ఫిబ్రవరి 15 : జూలపల్లి, వడ్కాపూర్‌లో ఎరువుల దకాణాలను పెద్దపల్లి ఏడీఏ శ్రీనాథ్, ఏవో ప్రత్యూష గురువారం తనిఖీ చేశారు. ప్రభుత్వ అనుమతి పొందిన దుకాణాల్లోనే రైతులు ఎరువులు, పురుగుల మందులు కొనుగోలు చేసి రశీదులు తీసుకోవాలని సూచించారు.

## 19న మంథని ప్రజావాణికి కలెక్టర్

పెద్దపల్లి, ఫిబ్రవరి15: ఈనెల 19న సోమవారం జిల్లా కలెక్టరేట్‌తో పాటు మంథని తహసీల్దార్ కార్యాలయంలో రెండు చోట్ల ఉదయం 10 :30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ప్రజావాణి కార్యక్రమం ఉంటుందని కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం మంథని తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్, జిల్లా కేంద్రంలో అదనపు కలెక్టర్లు పాల్గొంటారని వివరించారు.

## నివాళి

మంథని రూరల్, ఫిబ్రవరి 15: చిల్లపల్లి కి చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు అక్కపాక సంపత్ తండ్రి లింగయ్య బుధవారం చనిపోయాడు. ఆయన మృతదేహంపై జడ్పీ చైర్మన్ పూలమాలవేసి నివాళులర్పించారు. లింగయ్య మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.